# కళ్ళల్లో పెళ్ళి పందిరి



పోర్టికోలో స్కూటరు స్టాండువేసి మెట్లెక్కి లోపలకు వెళ్ళబోతూన్న శ్రీనివాస్ క్షణకాలం ఆగిపోయేడు లోపల నుంచి బిగ్గరగా వినిపిస్తూన్న పద్మిని మాటలకి. మరోక్షణంలో బూట్లు గబగబా విప్పేసి పుస్తకాలు కుర్చీలో పడేసి లోపలకు పరుగెత్తేడు ఇరవైఏళ్ల శ్రీనివాస్ 'పద్మక్కా' అంటూ.

డైనింగ్ రూమ్‌లో తల్లి దగ్గర కూర్చుని కబుర్లు చెప్తూన్న పద్మిని ఎదురు వచ్చిందతనికి. 'అక్కా...ఎప్పుడొచ్చావ్...?'...!... సంతోషంగా అక్క చేతులు పట్టుకు అడిగేడు. చిరునవ్వు చిందింది పద్మిని పెదవులపై. తనకన్నా ఎత్తు ఎదిగిపోయిన తమ్ముడిని ఆప్యాయంగా చూసింది. పద్మిని చేతులకు అభిమానం కురిసే కళ్లతో చిన్నపిల్లాడిలా చూస్తూన్న శ్రీనివాస్‌ను చూస్తూ అప్పుడే అటుగా వచ్చిన జానకమ్మగారు నవ్వుకొన్నారు.

ప్రక్కగది గుమ్మంలోంచి కిల కిలా నవ్వు విన్పించిందతనికి. చివ్వున తల తిప్పేడు శ్రీనివాస్. అంతవరకూ గుమ్మంలో నిలబడే వాళ్లని చూసి నవ్వుతూన్న ఆ అమ్మాయి మెరుపులా తప్పుకు మాయమయింది. సిగ్గుగా అక్క చేతుల్ని వదిలేసేడు శ్రీనివాస్. అతడి చెంపలు ఎర్రగా అయిపోయాయి. తమ్ముడిని చూసి ముచ్చటగా నవ్వింది పద్మిని.

'అమ్మా వీడిలో ఇంకా ఆడపిల్లతనం పోలేదే' అంటూన్న పద్మిని నవ్వుతో శృతి కలిపేరు జానకమ్మగారు.

'అది ఎవరో...గుర్తు పట్టావురా... వాసూ...అమ్మా...హిమా ఇటురా తల్లీ... మావయ్య చూస్తాడు నిన్ను'...

'నేను రాను బాబూ' గదిలో వో మూలకి ఒదిగిన హిమ సిగ్గుగా అంది.

'బిందూ... ఇటురా'... తల్లి పిలుపుతో నెమ్మదిగావచ్చి తల దించుకొని నిలబడింది హిమబిందు. పన్నెండేళ్ల పిల్లగా ఆమెను చూసిన శ్రీనివాస్...పదిహేడేళ్ల వయసులో అపర రతీదేవిలావున్న ఆమెనుచూసి ఆశ్చర్యపోయేడు. 'ఆడపిల్లయి త్వరగా ఎదుగుతారంటారు నిజమే' అనుకొన్నాడు అంతరంగంలో. నెమ్మదిగా కళ్లెత్తింది హిమ. ఆమెచూపులు శ్రీనివాస్ కళ్ళతో ఒక్క క్షణం కలుసుకు మెరుపులా విడిపోయాయి. ఛప్పున లోపలకు వెళ్లిపోయింది హిమబిందు.

'చిన్నమావయ్యా...' తృళ్లి పడ్డాడు శ్రీనివాస్,

పద్మిని కొడుకు పదేళ్ళ విద్యాసాగర్ శ్రీనివాస్ కాళ్ళు చుట్టేశాడు.

'నో...విద్యా...' శ్రీనివాస్ వాడిని రెండుచేతులా పైకెత్తి ముద్దు పెట్టుకున్నాడు.

'ఎప్పుడొచ్చారక్కా...అసలు ఈ మంత్ ఎండింగ్‌కి కాని రానన్నారుగా. బావగారు ఏరి...?'

'ఇప్పుడడుగుతున్నావురా...బావేరీ అని ...మేం ఇంటికి వచ్చేసరికి పదిగంటలయింది...నువ్వు తొమ్మిదికే కాలేజి కెళ్ళావని అమ్మ చెప్పింది...అసలు ఇప్పుడే వచ్చేంవాళ్ళం కాదుగానీ...వీసా అవి తొందరగానే వచ్చేశాయి. ఎప్పుడొచ్చి భారత భూభాగం చూస్తానా...అని కొట్టుకు పోయామురా నిజంగ...మేం నాలుగురోజుల క్రిందటే వచ్చాంలే...మా మావగారింటికి వెళ్ళి నిన్న అక్కడ బయలుదేరి ఈరోజుకి ఇక్కడకి చేరుకున్నాం... మీ బావగారు బజారుకి వెళ్ళారు...చాలా వివరాలు...? ఇంతకీ నీ చదువెలా వుందిరా...వాసూ?...'

'నా చదువుకేం అక్కా...బాగానేవుంది' విద్య బుగ్గలు ముద్దు పెట్టుకుంటూ చిన్నగా నవ్వేడు శ్రీనివాసు.

'నువ్విలా బాగా చిక్కిపోయావేంరా... ఇంజనీర్‌వి నువ్వే ఈసురోమంటే...ఇంక దేశానికేం సేవ చేస్తావూ?...' చిలిపిగా నవ్వింది పద్మిని.

'నీ కొంటెతనం పోలేదక్కా...స్టేట్స్ కెళ్ళొచ్చినా'...ఆప్యాయంగా అక్క ముఖంలోకి చూసేడు.

ఇంతలో వచ్చిన రమణని చూస్తూ వాళ్ళ సంభాషణ ఆగిపోయింది.

'హలో... బావగారూ....నమస్కారం... రండి...అక్కని మీకోసం ఇప్పుడే అడుగుతున్నాను...'

చనువుగా వాసు చేయి అందుకు ఆప్యాయంగా నొక్కేడు రమణ చిరునవ్వుతో.

'ఇందాకే వచ్చాం వాసు...ఫైనలియర్ కదూ...బాగా చదువుతున్నావా?...'

'అవునండీ...బాగానే చదువుతున్నాను' వినయంగా చెప్పేడు శ్రీనివాస్.

'భోజనానికి రండమ్మా...రమణా కాళ్ళు కడుక్కో బాబూ'...జానకమ్మగారు అందరికీ చెప్పేరు. భోజనం ముగించుకొని కాలేజీ కెళ్ళడానికి పుస్తకాలకోసం తన గదికి వచ్చిన శ్రీనివాస్ ఆశ్చర్యంగా చూసేడు తన గది తలుపులు తెరచి వుండటం చూసి. లోపల పుస్తకాలు తిరగవేస్తూన్న హిమ వులిక్కిపడింది. వెనక్కి వచ్చి మెట్లమీద నిలబడి తల్లిని పిలిచేడు.

'ఎందుకురా' మెట్లు ఎక్కి వచ్చింది ఆవిడ.

'టేబిలుమీద నా పుస్తకాలున్నాయి పట్టుకురా అమ్మా.'

విస్మయంగా కొడుకుని చూస్తూ లోపలకు వెళ్ళిన ఆవిడ అర్థమైనట్లు చిరునవ్వుతో పుస్తకాలు తెచ్చి అందించింది. స్కూటరుమీద దూరం అవుతూన్న ఆతడి సుందరరూపం చూస్తుండిపోయింది బాల్కనీలో నిలబడ్డ హిమబిందు.

ఆ రాత్రి పండువెన్నెలలో టెర్రస్ మీద భోజనాలు ఏర్పాటుచేసేరు జానకమ్మ గారు.

మీల్సుటేబిలుమీద తెల్లని క్లాత్ పరవబడింది. వెండి కంచాల్లో అన్నం వడ్డించేడు వంటనాయర్. చల్లగాలి వీస్తూంది. పారాపెట్ మీదకి కుండీల్లోంచి పాకిన సన్నజాజి తీగ తెల్లని పూవులు విరగబూసి తీయని పరిమళం అంతటా వెదజల్లుతున్నాయి. ఎంతో ఆహ్లాదంగా వుంది ఆ వాతావరణం

'చూడండి బావగారూ ..మీరు విదేశ పర్యటన ముగించివచ్చిన సందర్భంలో మా మూన్ లైట్ డిన్నర్ బాగుందాండీ'... హాస్యంగా నవ్వుతూ అన్నాడు శ్రీనివాస్.

'నిజమేనోయ్ వాసూ...' రమణ పెదవులు చిరునవ్వుతో విచ్చుకొన్నాయి.

'మరి నీ పెళ్ళి ఎప్పుడురా వాసూ... అమ్మనింకా ఎంతకాలం శ్రమ పెడతావూ. ...నాన్న, అన్న, వదినా, పిల్లలు అక్కడా ...నువ్వు, అమ్మ ఇక్కడాను...ఈ సంవత్సరంతో చదువు అయిపోతుందిగా?...'... మధ్యలోనే ఆమె మాట అందుకొన్నాడు శ్రీనివాసు.

'ఏం కాదక్కా... నాన్నగారు హెల్త్ కోసం అక్కడకి వెళ్ళారు అంతే...మరో రెండు నెలల్లో వచ్చేస్తారు...'

'ఆ సంగతి నాకూ తెలుసులేవోయ్... అమ్మ వయసువాళ్ళు హాయిగా కోడళ్ళచేత సేవలు చేయించుకొంటున్నారు...నువ్వేమో పెళ్ళి వద్దని భీష్మించు క్కూర్చున్నావుట...?'

'అమ్మ చెప్పిందా ఏం...నీకు...?' అసహనంగా కుర్చీలోకదిలి ముఖం చిట్లించుకొన్నాడు పెళ్ళిమాట వినేసరికి.

'మా హిమని చేసుకోకూడదురా వాసూ ...దానికి నువ్వంటే ఇష్టం.'

'ఛీ...పోమ్మా'... హిమబిందు సిగ్గుతో ముడుచుకుపోయింది.

అప్రయత్నంగా తలెత్తి ఆ వైపు చూసిన శ్రీనివాస్ పరవశంగా చూసేడు ఒక్క క్షణం.

తెల్లగులాబి లాంటి హిమబిందు, తెల్లనిబట్టలు, జడలోంచి భుజంమీదుగా జారే సన్నజాజులు ముత్యాలనగలు శాంతి దేవతలా వున్న హిమ ఆ తెల్లని వెన్నెల్లో పాలరాతిబొమ్మలా మెరిసిపోతోంది. హిమ తెలుపుకు బావేగానీ...ఆ కళ్ళు, నవ్వు అంతా అక్కపోలికే... ఆ కళ్ళల్లో ఏం కాంతులూ...!...!...!...ఆ చిరునవ్వు అయస్కాంతంలా ఆకర్షించిందతడిని.

శ్రీనివాస్ హిమను తదేకంగా చూడటం గమనించి అంది పద్మిని.

'దాన్నేం చూస్తావు కానీ...ముందు మైసూరుపాక్ తిను...నీ కిష్టమని బొంబాయినుంచి తెచ్చాను...' వులికిపడి చూపులు తిప్పుకొన్నాడు. పద్మిని కళ్ళు కొంటెగా మెరుస్తూ పెదవులపై చిరునవ్వు తనని వెక్కిరిస్తున్నట్లుగా తోచిందతనికి. మౌనంగా మైసూరుపాక్ ముక్కలు చిదుపుతూ కూర్చున్నాడు. జానకమ్మగారు, రమణ తలవంచి నవ్వుకొంటే ...వంటనాయరు అన్నపళ్ళెం వెనక నవ్వు దాచుకొన్నాడు.

* *

మరో పదిరోజులు అందంగా కదిలిపోయాయి. ఏలూరు నుంచి సత్యదేవ్ ఉత్తరం వ్రాసేడు. పద్మినిని, రమణని పిల్లలని రమ్మని ఆహ్వానిస్తూ. జానకమ్మగారి మరిదికొడుకు సత్యదేవ్. చిన్నప్పుడు చదువుకోసం [illegible] గారింట్లో రెండేళ్ళు వుంది

టికి దేవ్ నాలుగునెలలు

# కళ్ళల్లో పెళ్ళి పందిరి

చేతుల్లో పెరిగిన దేవ్ అంటే ప్రత్యేకాభిమానం పద్మినికి.

'అమ్మా ... దేవ్ లెటరు వ్రాసేడు... ఏలూరు వెళ్ళాలి···పిన్ని బాబాయ్ ఎలా వున్నారో...'

'చెప్పకుండా వెళ్ళిరా తల్లీ...నువ్వంటే వాళ్ళందరికీ ప్రాణం...వాడి పెళ్ళికి నువ్వు స్టేట్స్‌లో వున్నావు. వాడు ఒకటే గొడవ... 'అక్క లేదు పెద్దమ్మా...' అని'...

'మరదలు పిల్ల ఎల్లా వుందీ...నా తమ్ముడి సెలక్షన్ ఎంతబావుందీ చూడాలి' సంబరంగా, అంది పద్మిని. మర్నాడే ప్రయాణం...ఆరోజు...

'తమ్ముడూ...చెప్పరా...ఇంతకీ హిమను చేసుకొంటావా ... లేదా? ...' నిలవేసిందతడిని. శ్రీనివాస్ ఇబ్బందిగా కదిలేడు...'ప్లీజ్···క్షమించక్కా...నాకు పెళ్ళిని గురించిన ఆలోచనేరాదు ... నా ఆదర్శాలు నీకుతెల్సు...పెళ్ళిలాంటి చెరసాలలో నేను తగుల్కోను ... నాదృష్టి ఎంతసేపూ ద్రిడ్జిలు, డాన్‌లూ...ఇదే నా ప్రపంచం' ఆవేశంగా అన్నాడు శ్రీనివాస్.

'ఊ... బాసున్నాయి ఆదర్శాలు... ఈ యువకర్తకపు వేడిలో ఉపన్యాసాలు దంచగానే సరిపోదు. ఇప్పుడేం అన్పించకపోవచ్చు కానీ...రక్తంలో వేడి చప్పగా చల్లారాక జీవితానికోతోడు కావాలని పిస్తుంది...అప్పుడు...చేతులుకాలాక ఆకులు పట్టుకొన్న చందమవుతుంది బ్రతుకు. అయినా ఇప్పుడు ఇల్లా ఉపన్యాసాలు ఇచ్చిన వాళ్లను చూశాగా ... ఎవరైనా ఏ లక్ష కట్నం ఇస్తామంటే ఎగిరి గంతేసి పిల్ల ఎలా వున్నాసరే మూడు ముళ్ళూ వేసేస్తారు...నేను ఏం తక్కువ చెయ్యను లేదా...నాశక్తికొద్దీ...'

'అక్కా...' శ్రీనివాస్ గర్జనముందు పద్మిని గొంతులో మాటలు ఆగిపోయాయి.

'కట్నంకోసం ఆశపడేంత నీచ మనస్తత్వం నీ దయవల్ల నాకింకా రాలేదు ... ఇంకెప్పుడూ ఇట్లా మాట్లాడకక్కా' శ్రీనివాస్ కళ్ళల్లో [illegible] కురుస్తున్నాయి. శరీరంలో రక్తం మరిగి వెచ్చగా ఆవిర్లు [illegible] సాగుకొచ్చింది. ఆతడి ముఖం కిందుగా ఎర్రగా కంది [illegible] శమంత్లా చిదిమితే రక్తం కారేంతగా అయిపోంది.

పద్మిని మాటలకన్నా...ఆమె గొంతులో అవహేళన ... తన వ్యక్తిత్వాన్ని అల్పంగా అంచనావేసిన ఆ మనసు మరీ కలవరపరచాయతడిని. మరోమాటకి ఎదురు చూడకుండా చకచకా మెట్లుదిగి వెళ్ళిపోయేడు.

తొందరపాటుతో తను అనేసిన మాటలకి పశ్చాత్తాపడింది పద్మిని. జానకమ్మగారు ఎటూ చెప్పకుండా మౌనంగా వుండిపోయారు. మనవరాలిని కోడలుగా తెచ్చుకోవాలనీ, పెళ్ళొవద్దని భీష్మించుక్కూర్చున్న చిన్నకొడుకు మనసు మారాలని ఆవిడ ఆకాంక్ష. ఆరోజంతా ఇంటికి రాలేదు శ్రీనివాస్. పద్మిని కళ్లలో నీళ్ళు ఇంక లేదు. రాత్రి పన్నెండుగంటల తర్వాత అలసిపోయిన ముఖంతో, కళ్లనిండా బాధతో ఇంట్లోకి అడుగుపెట్టిన తమ్ముడిని క్షమించమని అడిగే సాహసం లేకపోయింది ఆమెకు.

ఆమె వేదన గమనిస్తూన్న రమణ చిరాట్లువేసేడు.

'నీకసలు మతిపోతూందేం ... పద్మా... వాడిని అన్నిమాటలు అనడానికి నీకు మనసుకెలా తోచిందీ?...'నాకు పెళ్ళొద్దు మొర్రో' అని అతనంటుంటే... హిమని చేసుకోనన్నాడనేగా నీకోపం...'

'మీరూ అల్లాగే అంటున్నారా'... ఆతడి కాళ్లవైపు మంచంమీద కూలబడిపోయి బావురుమంది పద్మిని. రమణ కరగిపోయేడు అతను రెండుచేతులూ చాపి పద్మినిని గుండెల్లోకి తీసుకొంటూ అనునయంగా అన్నాడు.

'నీకు కోపంవచ్చినా...సంతోషం వచ్చినా పట్టలేం పద్మా...ఎప్పుడెలా మాట్లాడాలో కొంచెం ఆలోచించుకోవాలి...' భర్త గుండెల్లో అలసటగా కళ్ళు మూసుకుంది పద్మిని.

* * *

తెలిసో... తెలియకో తను వాడి మనసు నొప్పించింది. ఇప్పుడు క్షమించమని అడిగినా ఆబాధ వాడు మరచిపోతాడా...? మనసులో మమత బదులు అసహ్యం నిలిపిందా తను. అందుకే అంటారు కాలు జారినా తీసుకోవచ్చుగానీ నోరు జారితే లాభంలేదని. ఉదయం అయిదుగంటలకే లేవడం అలవాటు శ్రీనివాస్‌కి. పైకి వెళ్లింది పద్మిని. గదిలోలేడు శ్రీనివాస్. టెర్రస్‌మీద కూర్చుని శూన్యంలోకి దిగులుగా చూస్తున్నాడు అతను.

'అక్క తొందరపాటు తనకి తెలిసిందే... తనయినా అట్లా అనకుండా వుండాల్సింది ... అయిదేళ్ల తర్వాత తిరిగి ఈ గుమ్మంలోకి ఎంతో ప్రేమగా అడుగు పెట్టిన అక్కమనసు గాయపరిచాను'... అతని [illegible] అది.

అడుగుల చప్పుడుకు తలెత్తి చూసేడు. ఎదురుగా పద్మిని పారాపెట్ అంచు పట్టుకొని తలవంచుకు నిలబడివుంది.

'అక్కా...'

లేచి నిలబడ్డాడు శ్రీనివాస్.

'తమ్ముడూ ...నన్ను క్షమించరా... తొందరపడ్డాను నిన్న ... రియల్లీ వెరీ సారీ...'

'ఛ...ఇదేం మాటలక్కా?' ... ఆమె ముఖం వంకచూస్తూ 'అదేమిటక్కా... ఎక్కడికీ ప్రయాణమవుతున్నావే...'?

గులాబిరంగు పట్టుచీరమీద అదేరంగు బ్లవుజు...తలంటు పోసుకొన్న జుత్తు గాలికి వదులుగా ఎగురుతోంది. కుడిచేత్తో మాటి మాటికి ముఖంమీద పడ్తూన్న జుత్తుని పైకి తీసుకొంటూంటే చేతి గాజులు ఘల్లుమంటూ మృదువుగా శబ్దం చేస్తున్నాయి. నుదుట ఎర్రని కుంకుమ... నవ్వేకళ్ళు, సన్నని నడుముతో ముప్ఫయి అయిదేళ్ల పద్మిని ఇంకా పాతికేళ్ల పిల్లలా వుంటుంది. శ్రీనివాస్ మాటలకి కిలకిలా నవ్వింది పద్మిని.

'ఇంట్లో వుంటావుగాని...నీకేం పట్టదురా...దేవ్ రమ్మని వ్రాసేడుగా...నేను, మీ బావగారు, విద్య వెళ్తున్నాం. అమ్మ దింపమని కొన్నాళ్ళు వుంచమంటూంది. ఏలూరు నుంచి మద్రాస్ వెళ్ళి నాన్నగార్ని వాళ్ళని చూసి వారంతర్వాత సాగర్ వెళ్తాం...డ్యూటీలో జాయిన్ కావాలిగా మీ బావగారు.'

తనవల్ల అక్క నొచ్చుకోలేదు... శ్రీనివాస్ సమాధానపడ్డాడు.

'మళ్ళీ ఎప్పుడు వస్తావే అక్కా...'

తమ్ముడంత ఆప్యాయంగా అడుగుతూంటే మనసులో వ్యథ దూదిపింజలి

# కళ్ళల్లో పెళ్ళి పందిరి

విగిరిపోయింది. ఆ ఆత్మీయతకి ఆమెకళ్ళు తడిశాయి. ఒక్కసారిగా శ్రీనివాస్ కళ్ళవెంట నీళ్ళు తిరిగేయి.

'నడువు...నేనూ వస్తున్నాను...' పద్మినివెంట మెట్లు దిగుతూ

'అక్కా...నన్ను మన్నించు... నిన్ను బాధ పెట్టాను కదూ...' పద్మిని తల తిప్పలేదు. ఉబికి వస్తూన్న దుఃఖం వాసూ కంట పడకూడదనే. అందుకే ఆత్మీయతకి అంత విలువ.

గుమ్మంలో రిక్షా సిద్ధంగా వుంది. రమణ మెట్లు దిగుతూన్న వాసు చేయి అందుకొని స్నేహంగా నవ్వేడు. 'వెళ్ళొస్తాం ...వాసూ...బాగా...చదువు... విష్ యూ అల్ ది బెస్ట్...'

శ్రీనివాస్ అభిమానం కురిసే గొంతుతో అన్నాడు. 'మళ్ళీ తొందరలో ఒకసారి రావాలి మీరు బావగారూ...అసలు వచ్చి వట్లే లేదు...'

రమణ రిక్షా ఎక్కి పద్మిని ప్రక్కగా కూర్చున్నాడు. తన చేతుల్లోకి వచ్చిన విద్య బుగ్గలు ముద్దు పెట్టుకొని రిక్షా ఎక్కించి వెనక్కి వచ్చి నిలబడ్డాడు శ్రీనివాస్. విద్య 'చిన్నమావయ్యా...గుడ్‌బై...' అంటూ చేయి వూపేడు.

జానకమ్మగారు మనవడి తల నిమిరి, కూతురికి జాగ్రత్తలు చెప్పారు. రిక్షా కదిలింది. ఎందుకో తలతిప్పి వెనక్కి చూసిన పద్మిని చిన్నగా నవ్వుకొంటూ రమణ భుజం కుదిపి వెనక్కి చూపిస్తోంది. రమణ పెదవులపై మందహాసం కురిసింది.

'ఏమిటీ' ఆశ్చర్యంగా ప్రక్కకి చూసిన శ్రీనివాస్‌కి వాళ్ళ నవ్వుల అర్థం తెలిసింది. తను చూసుకోకుండా వచ్చి హిమ ప్రక్కనే నిలబడ్డాడు ... రిక్షా కనుమరుగయ్యేంత వరకూ చూసి ప్రక్కకి తిరిగిన హిమ ఉలికిపడింది శ్రీనివాస్‌ని చూసి.

[illegible] ప్రవేసించింది. ఎండలు, [illegible] తాపం అంటున్నాయి. [illegible] గడుస్తున్నాయో తెలిదు శ్రీనివాస్‌కి. పరీక్షలు వచ్చేస్తున్నాయి. ఎక్కడ చూసినా హడావుడి. ప్రిపరేషన్ హాలిడేస్‌లో రోజంతా చదువుతో గడచిపోతోంది. అతను ప్రతీ సబ్జెక్ట [illegible] త్వరం ఫస్ట్‌క్లాస్ డిస్టింక్షన్‌లో పాసవుతూన్నా పరీక్షలంటే హడలిపోతూ వుంటాడు.

హిమ ఇంట్లో వుండటంవల్ల మేడ మీదే ఎక్కువభాగం గడుపుతున్నాడు. నౌకర్లు టిఫిన్‌లు కాఫీలు పైకి చేరవేస్తూంటే భోజనానికి మాత్రం మేడదిగి వస్తున్నాడు శ్రీనివాస్.

ఆ కాసేపట్లో హిమ కనిపిస్తే విసుగ్గా ముఖం చిట్లించుకొనేవాడు. అది గమనించి హిమ మనసు కష్టపడింది. ఎప్పుడూ ఆతడి కంటపడకుండా తప్పించుకు తిరిగేది. వీళ్ళిద్దరినీ చూస్తూ గాఢంగా నిటూర్పు విడిచేది జానకమ్మగారు. 'వీడికీ జన్మకి పెళ్ళికాదు కాబోలు...నారాతకాకపోతే వీడికీ బుద్దేమిటీ? ఎన్నో అనాలని అనుకొన్నా ... 'ఆకలి' అంటూ రెండేసి మెట్లచొప్పున దిగేసి డైనింగ్ టేబిల్‌ముందు కూర్చున్న శ్రీనివాస్‌ని చూస్తూ అన్నీ మర్చిపోతుంది ఆవిడ. రోజులు గడచిపోతున్నాయి.

*

టెలిగ్రాం...సార్...పోర్టికోలో స్తంభానికి కట్టివేసిన ఆల్సేషియన్ పెద్దగా మొరిగింది. చదువుకొంటున్న శ్రీనివాస్ మెట్లు దిగి వచ్చేసరికి ... ఆ ప్రక్కగదిలో నిద్రపోతూన్న హిమ బయటకు వచ్చింది. టెలిగ్రాం కవరుచించి చదివిన శ్రీనివాస్ కంగారుగా 'హిమా...అమ్మనిలేపు' అన్నాడు. అదే అతని తొలిపిలుపు. చేతిలో గులాబి రంగు కాగితంతో బాధనిండిన కళ్ళతో తనకు ఎదురువచ్చిన కొడుకుని చూస్తూ ఏదో కీడు శంకించింది జానకమ్మగారు. 'బాబాయ్‌కి జబ్బుగా వుందట ఏమీకాలేదు కదూ...'

'అమ్మా...తాతగారు...'

'ఏమయిందిరా తాతగార్కి...

'ఏమయిందిరా తాతగార్కి ...ఎట్లా వుంది?'...ఆత్రుతగా అడిగింది.

'ఏం లేదమ్మా...తాతగార్కి సీరియస్‌గా వుందట. నిన్ను రమ్మని టెలిగ్రాం ఇచ్చేరు.'

'అయ్యో ... బా బా య్...' ఉప్పెనలా దుఃఖం ముంచుకువచ్చి కొంగు నోట్లో కుక్కుకు ఏడుపు ఆపుకొంటోంది ఆవిడ. హిమ శ్రీనివాస్ చకచకా బట్టలు సర్దేరు.

'నడువమ్మా...రిక్షా వచ్చింది...'

రిక్షాలో ప్రక్కనే కూర్చున్న కొడుకు భుజానికి ఆనుకొంది జానకమ్మగారు. నిర్వేదనగా వుందామెకు.

'జాగ్రత్త... హిమాతల్లీ ... తాతగార్కి కొంచెం తగ్గగానే వస్తాను...' 'హిమ జాగ్రత్తబాబూ...' అంటూ ఇద్దరికీ జాగ్రత్తలు చెప్పింది ఆవిడ.

'ఫర్వాలేదమ్మమ్మా...జాగ్రత్తగానే వుంటాం ... నువ్వు వెళ్ళగానే ఉత్తరం వ్రాయి...' కొంగుభుజం మీదుగా కప్పుకొని గేటుదాటి వచ్చింది హిమ.

తల్లిని బస్ ఎక్కించివచ్చి చదువుకొంటూ కూర్చున్నాడు శ్రీనివాస్.

అయిదుగంటలకు టీ త్రాగి స్కూటరు స్టార్టుచేస్తూ 'రాముడూ బీచ్ కెళ్తున్నానురా...' అన్నాడు గార్డెన్‌లోవున్న హిమకు కూడా వినిపించేలా నవుకరు నుద్దేశించి

మరోగంట తర్వాత గేటుముందు నల్ల ప్లిమత్ హారన్‌వింటూ గేటు తీసేడు రాముడు. ప్లిమత్ దూసుకువచ్చి పోర్టికోలో ఆగింది. డ్రైవర్ ప్రక్కనుంచి నల్ల కోటుతో కారుదిగుతున్న ఆ వ్యక్తి సత్యదేవ్.

'తల్లీ... హిమబిందూ...' గట్టిగా పిలుస్తూ లోపలకు వెళ్ళేడు సత్యదేవ్.

'హా... దేవ్ మామయ్యా ... నమస్కారం...'

'బావున్నావామ్మా...చాలా ఏళ్ళయిందిగా ...నిన్ను చూసి...' అందానికి తగ్గ వినయంతో తనముందు నిలబడ్డ హిమ శిరస్సు ఆదరంగా నిమిరేడు సత్యదేవ్.

ఛామనఛాయతో పెద్ద మీసాలతో నిండుగా...హుందాగా వున్న ఆతనిస్వభావం ఆ రూపానికి పూర్తిగా విరుద్ధం. అనుక్షణం తను నవ్వుతూ... ఎదుటివారిని నవ్విస్తూండే అతను అందరికీ ఆప్తుడు.

'అమ్మమ్మ ఏది తల్లీ...?

'లేదు మామయ్యా ... భీమవరంలో మీ తాతగార్కి సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తే వెళ్ళింది... చిన్నమావయ్య ఇప్పుడే బీచ్‌కి వెళ్ళేరు...' కాఫీ కప్పు అందిస్తూ అంది.

'భోజనానికి త్వరగా వచ్చెయ్యండి మావయ్యా...'

'లేదమ్మా...క్లయింట్స్‌తో కోర్టు పని మీద వచ్చేను...కారులో వచ్చాంలే...ఇప్పుడు వెళ్ళిపోవాలి... బీచ్‌కి వెళ్ళి వాసుని కలుసుకొని వెళ్ళిపోతాను. అమ్మమ్మ వచ్చాక నువ్వు ఏలూరు రా తల్లీ...అమ్మ, నాన్నగారు, విద్య నాలుగురోజుల్క్రితం మెడ్రాస్ వెళ్ళేరు. విద్య నాదగ్గర బాగా చనువయ్యాడు. రోజూ నాతో కోర్టుకు వస్తానేవాడు ... ఏలూరు వస్తావుగా ... అత్త నిన్ను చూడాలంటోంది...వెళ్తానమ్మా...' నల్లకోటుతో హుందాగా అడుగులు వేస్తూ వెళ్తున్న అతడిని చూస్తూ చిరునవ్వు చిందించింది హిమ ... మీద.

* * *


బీచ్ దగ్గర కారుదిగి...మళ్ళీ ఒక గంటలో రమ్మని డ్రైవర్‌తో చెప్పి మెత్తని ఇసుకమీద అడుగులు వేసేడు సత్యదేవ్. పల్చని వెన్నెల చిరు వెలుగులో

ఫ్లోరైడ్ పిప్పిపళ్ళు రాకుండా కాపాడుతుంది కనీసం 50 ఏళ్ళ వయసు వరకూ

(గ్రావ్ మరియు ఎల్‌కోక్ 1951లో చేసిన అధ్యయనము 'డెంటల్ అబ్‌స్ట్రాక్ట్స్' పేజీ 305, యానల్స్ ఆఫ్ ది రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇంగ్లండ్ నవంబర్ 1969, వాల్యూమ్ 45/వ సంపుటి)

అందుకే బినాకా వారు తయారు చేసే టూత్‌పేస్ట్‌లో ఫ్లోరైడ్ ఉంటుంది

ఎందువల్లనంటే బినాకా ఫ్లోరైడ్‌లో గల సోడియమ్-మోనో-ఫ్లోరో-ఫాస్ఫేట్ (యస్‌యమ్‌ఎఫ్‌పి) పళ్ళ దంత రక్షణే గాక, పిప్పి పళ్ళు ఏర్పడకుండా చేస్తుంది. పంటి ఎనామిల్ బలిష్ఠపరుస్తుంది, నోటిలో తయారయ్యే ఏసిడ్ తయారు కాకుండా చేస్తుంది. దంతక్షయాన్ని అరికట్టుతుంది. బినాకా ఫ్లోరైడ్ వాడటానికి ఇలాంటి కారణాలు ఇవన్నీ కోసం ఎవారికన్నా ఎక్కువ మంచి నమ్మే టూత్ పేస్ట్ ఇది.




బినాకా ఫ్లోరైడ్‌తో దంతక్షయాన్నుంచి, బాధించే పిప్పి పళ్ళ నుంచి మూడు రకాలుగా రక్షణ లభిస్తుంది.

CIBA Consumer

కళిసి తమాషీగా మెరుస్తోంది. ప్రేమి కుల హృదయంలా వుప్పొంగి పోతోంది సముద్రం. ఎగసిపడుతున్న కెరటాలు హోరు మంటు శబ్దం చేస్తున్నాయి.

ఎవ్వరూ లేనిచోట ఏకాంత ప్రదేశంలో ఇసుకలో మోచేతిమీద వెనక్కు వాలి కూర్చున్న తమ్ముడిని తేలికగానే గుర్తు పట్టగలిగేడు.

భుజంమీద స్పర్శకి ఉలికిపాటుతో చూసిన శ్రీనివాస్‌కి 'వాసు' అంటూ ఆత్మీయంగా నవ్వుతూన్న దేవ్ కన్పిం చేడు...

తన భుజంమీది అతడి చేతిని అలాగే తన చేతుల్లోకి తీసుకొని ప్రక్కగా కూర్చోబెట్టుకొంటూ అడిగేడు 'ఎప్పు డొచ్చావురా అన్నాయ్...ఇంటికి వెళ్దాం...'

'లేదురా వాసూ...ఇంటికి వెళ్ళొచ్చాను ...హిమ నువ్వు బీచ్‌కెళ్ళావని చెప్పింది... క్లయింట్స్‌తో కోర్టు పనిమీద వచ్చేను... ఉదయం నుంచి ఎంత ప్రయత్నించినా... సాయంత్రానికి పని తెమిలింది ... మళ్ళీ ఇప్పుడే వెళ్ళిపోవాలి...పెద్దమ్మ ఢీమవరం వెళ్ళిందటగా...?'

'లవుడు తాతగార్కి సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తే వెళ్ళింది...'

'హిమ ఒక్కతేవుంది...ఇంట్లో వుండ లేకపోయావ్'...

ముఖం చిట్లించుకున్నాడు శ్రీనివాస్. "హిమ ఏమన్నా పసిపాపా?...ఒక్కతే వుండ లేకపోవడానికి...... నౌకర్లు వున్నారులే సాయం...'

తమ్ముడికోపం తెలియందికాదు సత్య దేవ్‌కి. అతడు పెదవులపై చిరునవ్వు చిత్రంగా గంభీరతమాటుని దాచేసి అన్నాడు.

'మన ఇంటికి వచ్చిన ఆడపిల్లని ఎలా గౌరవించాలో నేర్చుకో వాసూ...నౌకర్లా...? దానికి సాయంవుండేది.? ఇలా ఈ సముద్రం ఒడ్డున ఏదో పెద్ద ఆలోచనలో పడక పోతే... హాయిగా టెర్రస్‌మీద కూర్చుని ఆ పిల్లతో కబుర్లు చెప్పలేకపోయావ్...?' అన్న కళ్ళల్లో సున్నితంగా కదులుతున్న కోపత త్వాన్ని గమనించకపోలేదు శ్రీనివా

వుంటాయి...? అయినా ' తన చికాకునంతా పొడిగా అన్నాడు.

# కళ్లల్లో పెళ్లి పందిరి

సత్యదేవ్ హాస్యంగా నవ్వేడు. 'ఏం మనిషివిరా...వాసూ ఆడపిల్లతో ఏం కబుర్లా?......అంటున్నావ్ ... కాబోయే అమ్మాయితో మాట్లాడేందుకు ఏం దొరకలా నీకు...?' తను చెప్పదలచుకొన్న దాన్ని సూటిగా...ఎదుటివాళ్ళకి అట్టే 'బోర్'కొట్టకుండా బయటపెట్టే వోర్పు లాయర్‌గా అతనికి వుంది. అందుకే అతను ఏలూరులో పేరు మోసిన లాయర్‌గా వెలా మణి అవుతున్నాడు.

'అన్నయ్యా...' శ్రీనివాస్ గొంతులో మాట వేయి మెగాటన్నుల బాంబులా పేలింది. తనకన్నా నాలుగేళ్ళు చిన్నవాడు శ్రీనివాస్. తమ్ముడి భుజంచుట్టూ ఆద రంగా చేయివేసేడు సత్యదేవ్.

'అక్కా...నీ మొండిపట్టు... అంది వాసూ... పెళ్ళంటే...నీకు...ఎం దుకో ఇష్టం ఎందుకు కలిగిందో...అర్థం కావటంలేదు నాకు...'

'హో...అదా సంగతి...అక్క నిన్ను రాయబారం పంపిందా...? అదే నాకూ అర్థం కావటంలేదు...నేను తప్ప మరి మొగుడు దొరకడటనా...తనకూతురికి...?'

'తమ్ముడూ...పిచ్చిగా మాట్లాడకురా..'

దేవ్‌గొంతు ప్రశాంతంగా వుంది. చిన్న పిల్లడి అమాయకత్వాన్ని చూసి నవ్వినట్లు చిన్నగా నవ్వి అన్నాడు.

'నేనొక సంఘటన చెప్తాను...? వింటావా...?

'హూఁ... ఏమిటది... నాకేదో కథ అల్లి చెప్తావు కాబోలు...అంతేనా'...? అసహ నంగా కదిలేడు శ్రీనివాస్.

'కథ...అంటూకొట్టిపడేయకువాసూ... ఇది కథలాంటి జీవితం కథ...' దేవ్ ముఖం గంభీరంగా అయిపోయి అతని కళ్ళల్లో చిత్రమైన వేదన తరంగాలుగా ఎగసిపడుతోంది. 'నేను' బి. ఎల్...చదివే టప్పటిమాట...' కొద్దిగా తలవాల్చి దూరానికి చూస్తూ చెప్పసాగేడు సత్యదేవ్. గతంలో జరిగిన సంఘటన ఇప్పటికీ అతడి మస్తిష్కంపై పొరలని చీల్చుకు బయటకు దూసుకు వస్తోంది.

'నేను... హైద్రాబాద్‌లో చదివేను... నీకు తెల్సుగా...మా 'హెడ్ ఆఫ్ ది డిపార్టు మెంట్' ప్రొఫెసర్ రంగనాధరావుగారు. ఆయన బ్రహ్మచారి. ... ఏభైయిదేళ్ళ వయసుతో తెల్లగా ...కేవారు. విశాలమైన నుదుట ... నామం ... అనా ... క్లాసులో అనర్గళంగా ... చెప్పే ఆయన మూర్తి ... నాకు... ఆయనలా పాఠంచెప్పే ప్ర... ఎవరూ లేరు మాకాలేజిలో. ఒకసారి ప్రొఫెసర్‌గారు క్లాసుకి రాలేదు... మాకు ఆయనక్లాసు ఒక్కటికూడా 'లూజ్' చేసుకొందుకు ఇష్టం వుండేదికాదు... వరసగా వారం రోజులు ఆయన కాలేజికి రాకపోయేసరికి మాకు ఆశ్చర్యం వేసింది. హిమాయత్ నగర్‌లోవుండే ఆయన బంగ్లాకి వెళ్ళేం. ప్రొఫెసర్‌గారు ఆశ్చర్యంగా చూసేరు మమ్మల్ని...మాకు ఆయన్నిచూసి గుండె చెరువయ్యింది. ప్రొఫెసర్‌గారు నీరసంగా మంచానికి అంటిపెట్టుకుపోయిన స్థితిలో వున్నారు ఆయనకు టైఫాయిడ్.

'ఇన్నాళ్ళూ... మాకు తెలియకుండా ఎందుకు దాచారు సార్...' అని మేమంతా నిష్ఠూరంగా అంటే...ఆయన ఆర్ద్రంగా నవ్వేరు. ఆయన వద్దంటున్నా వినక మేం నలుగురం పగలు నలుగురు రాత్రి వొప్పున డ్యూటీలు వేసుకొని ప్రొఫెసర్‌గారి అవస రాలు చూస్తూండే వాళ్ళం. రోజూ ప్రిన్సిపల్ గారు వచ్చి చూసి వెళ్తూండేవారు. పది హేను రోజులకి ఫీవర్ బాగా కంట్రోల్ అయ్యింది.

'ఈ రోజు మీరు ఎవరూ వుండొద్దు బాబూ...' అంటూ మాకు నచ్చజెప్పి... ఒక్క ప్యూన్ని మాత్రం వుంచుకొన్నారు ...ఆ రాత్రి సంతృప్తిగా నిద్రపోయాం... కాని...ఆ తెల్లవారుజాము అయిదుగంట లకు ప్యూను పరుగెత్తుకువచ్చి మా గుండెలు పగిలే వార్త చెప్పాడు. మేం ప్రాణప్రదంగా ఎంచుకొంటున్న మా ప్రియతమ ప్రొఫెసర్ మరి లేరు...మాకు షాక్ తిన్నట్లయింది. రాత్రి పన్నెండు తర్వాత మందు త్రాగి ప్రొఫెసర్‌గారు నిద్రపోయారట. ఎన్నో రాత్రులుగా నిద్ర లేని కారణంగా ప్యూను ఒళ్ళెరగకుండా నిద్రపోయాడట.... మూడున్నరకి మెలకువ వచ్చి మందు త్రాగించేందుకు ప్రొఫెసర్ గారిని లేపబోతే ఆయన శరీరం చల్లగా

కష్టేలా తగిలిందట. డాక్టర్ వచ్చి ఆయన రెండుగంటల ప్రాంతంలో మరణించారనీ, విపరీతమైన గుండెపోటు రావడంవల్ల జ్వరానికి అతి నీరసంగా అయిపోయిన ఆయన ఆ పోటుకు తట్టుకోలేకపోయారనీ చెప్పేరు.

ఆయన మృతికి మా కాలేజీ అంతా విచారించారు. ఆ రోజంతా మా స్టూడెంట్స్ కళ్ళల్లో నీళ్ళు ఇంకలేదు... నాకప్పు డన్పించింది ... ఆయన పోయే టప్పుడు ఎంత బాధపడ్డారో...పాపం... అందరూ వుండి దిక్కులేని చావేమిటో అర్థం అయ్యింది నాకు. ఆఖరిసమయంలో తనకోసం బాధపడేవాళ్ళు లేక...గొంతులో మంచినీళ్ళుపోసే దిక్కులేక ఆయన ఎంతగా అల్లాడిపోయారో...ఆ సంఘటన ఇప్పటికి నన్ను విచలితుడ్ని చేస్తుంది. ఆయనకోసం మేం బాధపడ్డా...మావేదన వేరు...ఆయనకీ భార్యాబిడ్డలుంటే అలా దిక్కులేని చావు సంభవించేదా ఆయనకి...? వాళ్ల ప్రతీ కన్నీటి బిందువూ ఆయనకోసమే... వాళ్ల హృదయాల్ని చీల్చుకు వచ్చే ఆర్తి ఆయన కోసమే— 'రియల్లీ...ఇటీస్ ఎ సారోఫుల్ ఈవెంట్...బట్ ఐ కాంట్ ఫర్‌గెట్ ఇన్ మై లైఫ్...' భారంగా చెప్పటం పూర్తి చేసేడు సత్యదేవ్. ఆఖరిమాటలంటున్నప్పుడు అతడి కన్నీళ్ళు గొంతులో తమాషాగా శబ్దం పుట్టించేయి. మొదట అయిష్టంగా వింటూన్న శ్రీనివాస్ క్రమంగా ఆ సంఘటనలో లీనం అయిపోయేడు. ఆ కథ అతడి మనసులో తడిగా కదిలింది. పది నిమిషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి ఎవరు ముందు మాట్లాడాలో...ఏం మాట్లాడాలో అర్థం కాని వాళ్లల్లా వుండిపోయారు ఇద్దరూ. ముందుగా తేరుకొన్న సత్యదేవ్ అన్నాడు.

'ఇదికిందంతా ఎందుకు చెప్పానంటే... జీవితంలో ప్రతి వాళ్ళకీ తోడుకావాలి వాసూ...నీకోసం ఓ మనసు ఎదురు చూస్తోందనీ...నీ నవ్వే తన ప్రాణంగా ఎంచుకొని...నీ కన్నీటికి కలతచెంది హృదయంలో దాచుకొని వోదార్చే ఓ జీవిత భాగస్వామిని చాలా అవసరం వాసూ... జీవితంలో దేనినైనా పొందవచ్చుకానీ... ప్రేమించిన వాళ్లని పొందటం ఓ భాగ్యం తెల్సా...? ఎవరినో చేసుకోవాలి కనుక ఆ వ్యక్తి హిమ ఎందుకు కాకూడదూ...? అంటుంది అక్క. మేం నీ సుఖం కోరే వాళ్ళం...హిమ కాకుంటే మరో రమను చేసుకో... అంతేకానీ......పెళ్లే వద్దనటం అంత భావ్యం కాదురా...'

'నన్ను మీరు సరిగా అర్థం చేసుకో లేదురా అన్నాయ్...అదే నా బాధ...నేను దేశసేవ చేయాలని అంతే...' కర్తవ్య విమూఢునిలా గబగబా అన్నాడు శ్రీనివాస్.

'పిచ్చి...ఇటుచూడు......' సత్యదేవ్ కొద్దిగా వంగి తమ్ముడి ముఖాన్ని ఒర చేతుల్లో ఇముడ్చుకొని మృదువుగా అన్నాడు.

'పెళ్లికీ...దేశసేవకీ...సంబంధంలేదు... దేశసేవకు లందరికీ పెళ్లాలు లేరూ...?' శ్రీనివాస్ మౌనంగా ముఖం దించుకొన్నాడు. దూరాన్నుంచి అలలు జంటలుగా పరుగెత్తుకువచ్చి తీరాన్ని బలంగా తాకి పేదవాని కోపంలా చివ్వున చితికిపోతున్నాయి. కెరటాలమీది తెల్లని నురుగు తుంపరలు చల్లగా వాళ్ళ ముఖాల్ని స్పృశిస్తున్నాయి.

సత్యదేవ్ కూడా ఏం సమాధానం ఆశించని వాడిలా మౌనంగా వుండిపోయాడు.

శ్రీనివాస్ ముఖ భంగిమ తన మాటల్ని ఆలోచిస్తున్నట్లుగా తలతిప్పి అతడివైపు చూడకుండానే గ్రహించిన సత్యదేవ్ సంతృప్తిగా నిట్టూర్చేడు.

కారు హారను వింటు తృళ్లిపడి చూసేరు అన్నదమ్ము లిద్దరూ. డ్రైవరు నవ్వుతూ చేయి వూపేడు.

'వెళ్తాను వాసూ...నే చెప్పింది మర్చిపోవుగా...బాగా చదివి క్లాసు తెచ్చికోవాలి. వదిన నీకు దీవెనలు చెప్పమంది. పరీక్ష లయ్యాక ఏలూరు......రా.....మర్చిపోకు... వెళ్తాను...' విష్‌యూ ఆల్‌ది బెస్ట్...' శ్రీనివాస్ చేయి అందుకు సున్నితంగా ముద్దుపెట్టుకొని వదిలేసేను సత్యదేవ్.

* * *



'యుద్ధం ఆపము ... యుద్ధం ఆపుతాము ... యుద్ధం...!'

నిత్యదేవ్ వెళ్లిపోయాక...వెనక్కి తిరిగి అడుగులు వేస్తున్న శ్రీనివాస్ 'హలో... వాసూ...' అనే పిలుపు వింటూ తలతిప్పి చూసేడు. దగ్గరగా వస్తూన్న ఆతడు శ్రీకాంత్. శ్రీహరి క్లాస్‌మేట్. ఆతడిని హరి అన్నయ్యలాగే 'అన్నయ్యా' అని పిలిచే చనువుంది తనకు.

'హలో కాంతి అన్నయ్యా ... ఎప్పుడు వచ్చేవ్...దా...కూర్చుందాం...'

'లేదురా వాసూ...అదిగోచూడు..అక్కడ కూర్చున్నది ఎవరో తెల్సా...? మీ వదిన... దా...అక్కడికే పోదాం...దూరంనించే నిన్ను చూసి గుర్తుపట్టాను...'

'పెళ్లెప్పుడు చేసుకొన్నావురా...... అన్నాయ్...' విస్మయంగా శ్రీకాంత్‌వైపు చూసేడు.

శ్రీకాంత్ ఎప్పుడూ అనేవాడు. 'పెళ్లి చేసుకోకూడదురా వాసూ ... ఈ పెళ్లి సంకెళ్ళ లాంటిది. ఆ చెరసాలనుంచీ బతుకులో మరి బయటపడలేం...హాయిగా బ్రహ్మచారిలా ఉండటం...వీలైనంత దేశ సేవ చేయడం...ఇవే నా ఆదర్శాలు' అంటూ ఒకనాడు ఉపన్యాసాలు దంచిన కాంతి అన్నయ్యేనా...నువ్వు...?'

'నిజమే...ఏం చేసేది చెప్పు......ఈ అమ్మాయి మా అత్త కూతురు...నాకోసమే పుట్టిందట ... పెళ్లి వద్దన్నా నని మావాళ్ళంతా వేటాడేశారు నన్ను...చివరికి మా అమ్మ నూతిలో దూకుతానని నూతి గట్టు ఎక్కిందికూడా...కానీ...నీకు తెలియదురా వాసూ...నేను అనుకొన్నట్టు పెళ్లికీ దేశసేవకి సంబంధం లేదు. తెలివైన భార్య విన్నడూ భర్తకి అడ్డురాదు. పైపెచ్చు అతడికి అన్నివిధాలా చేయూతనిస్తుంది. లాభంలేదు వాసూ...మాత్ర ప్రేమ తర్వాత ఇల్లాలి ప్రేమ...మనం స్వతంత్రులం కాలేం...స్త్రీ అండని నిలవవలసిందే...'

'ఇప్పటిదాకా విన్నబోరే ఇది'...మనసులో అనుకొన్నాడు శ్రీనివాస్.

'హరి ఎక్కడ వున్నాడూ...?'

అన్నయ్య మైదానులో గవర్నమెంటు ...లులో అసిస్టెంటు సర్జన్ చేస్తు... వాడికి ముగ్గురు వంశోద్ధారకులు... ...రు హెల్త్‌కోసం అక్కడికి వెళ్లారు. ... బావగారు మొన్ననే స్టేట్స్ ...చ్చారు...వివరాలు చెప్పేడు

...దిరా—' శ్రీకాంత్ సంతృప్తిగా తలూగించేడు.

'ఈ ...డుతో చదువు అయిపోతుందను ...ంటాను...మరి పెళ్లి ఎప్పుడూ...?' నవ్వుతూ అడిగేడు.

'ఛీ...ఇంతకన్నా మంచిప్రశ్న దొరకలేదు కాబోలు...' మనసులో అనుకొని 'ఎప్పుడో ఒకప్పుడులే' అన్నాడు.

'చూడు హరితా...నీకు చెప్తూంటూనే శ్రీనివాస్ అని ఈతడే'—

హరిత నిలబడి 'నమస్కారమండీ'అంది.

'నమస్కారం వదినా...లేచారెందుకూ... కూర్చోండి...'

శ్రీకాంత్, శ్రీనివాస్ తమ చిన్నప్పటి ముచ్చటలు చెప్తూంటే ఆసక్తిగా వింటోంది హరిత.

'అబ్బా'...హఠాత్తుగా నుదురు మీద చేయి వత్తుకున్నాడు శ్రీకాంత్.

'ఏమైందీ' ... ? ... హరిత ఆత్రంగా చూసింది.

శ్రీకాంత్ చేతిని వత్తిగించింది. ఆతడి చేతిని ఎర్రని రక్తం. నుదుటివెంట రక్తపు ధార. ఎవడో తుంటరి కుర్రాడు విసిరిన రాయి శ్రీకాంత్ నుదుటిని బలంగా గాయపరచింది. ఏం చెయ్యాలో తోచలేదామెకి. కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతూంటే ఛప్పున చీర చెంగు చించి ఆతడి నుదిటికి కట్టు కట్టింది రక్తంతో ఆతడి షర్టు కొంచెం తడిసింది. హరిత కంట్లో నీళ్ళు ప్రయత్నం లేకుండా జల జలా రాలిపోయాయి. వణుకుతూన్న గొంతుతో అంది. 'ప్లీజు... వాసూ టాక్సీ కేకేయండి...' కర్తవ్యవిమూఢుడైన శ్రీనివాస్ పరుగెత్తేడు. టాక్సీలో కూర్చుంటూ తేలిగ్గా నవ్వేడు శ్రీకాంత్. 'నిన్ను అనవసరంగా శ్రమ పెట్టిందిరా తమ్ముడూ హరిత... థాంక్యూ...ఫర్ యువర్ హెల్ప్...'

'నెవర్‌మైండ్ ... డాక్టరు దగ్గరకి వెళ్ళన్నయ్యా ముందు.'

'అలాగే...' టాక్సీ ముందుకు పరుగెత్తింది. వెనక్కి వచ్చి మళ్ళీ ఇసుకలో కూలబడ్డాడు శ్రీనివాసు. హరిత ముఖంలో ఆత్రుత...ఆమె కంటినీరు ఆతడిలో కలవరం రేకెత్తించేయి. శ్రీకాంత్ నుదుటి చిన్న దెబ్బకి ఆమె ఎంతగా కలత చెందిందో...!!!...వివాహ బంధం అంతటి తీయనిదా...?...

క్రొత్త చీర అని సందేహించకుండా హరిత పమిట చించి ఆతడికి కట్టు కట్టింది. మనిషికి మరో మనిషి తోడు అంత అవసరమా...?...

నిండు పున్నమి వెలుగుల్లో సముద్రం పొంగుతోంది. ఎగిరిపడే అలల్లా ఆతడి మనసులో ఆలోచనలు ఎగసి పడుతున్నాయి. ఆలోచించి ... ఆలోచించి అలసిపోయేడు. ఎప్పటికో లేచి నెమ్మదిగా అడుగులు వేసుకొంటూ వచ్చి స్కూటరు స్టార్టు చేసేడు. శరీరం కంపించిపోసాగింది. వేయి సుత్తులతో ఒకేసారి మోదుతున్నట్టు తలనొప్పి ...మనసులో చిత్రమైన ఆవేదన... మంటల్లో చిక్కుకున్నట్టు అనుభూతి... మెల్లెక్కి బెడ్‌మీద వాలిపోవటంవరకే తెలుసతనికి. ఎంతసేపు గడిచిందో ... నుదుటిమీది చల్లని హస్త స్పర్శకి కళ్లు విప్పేడు శ్రీనివాస్. గోడకున్న బిగ్‌బెన్ మూడు గంటలు కొట్టింది. కళ్లు తెరవగానే ఎదురుగా హిమబిందు కన్పించింది. ఆమె కళ్ళల్లో సన్నని నీటి పొర. 'హార్లిక్సు... త్రాగండి' తీవ్ర జ్వరతలో వణుకుతూం దతని శరీరం. హిమ చేయి ఆసరాతో లేచి కూర్చున్నాడు. ఒక్క క్షణం సందేహించి ఆతడి పెదవుల దగ్గరగా గ్లాసు వుంచింది. ఒకచేయి తన భుజం చుట్టూ వేసి మరొక చేతితో తనకి సమీపంగా వంగి హార్లిక్సు త్రాగిస్తూన్న హిమని చూస్తూంటే ఆతడికి హఠాత్తుగా హరిత గుర్తు వచ్చింది. హరిత కళ్ళల్లో అనురాగం ... శ్రీకాంత్ నవ్వినప్పుడామె తేలిగ్గా ఫీలవ్వటం...ఇవన్నీ తెరమీది బొమ్మల్లా కదలాడసాగేయి ఆతడి మనోనేత్రంలో.

గ్లాసు ప్రక్కన పెట్టేసి తలగడలు సవరించి జాగ్రత్తగా ఆతడిని పడుకోబెట్టి దుప్పటి కప్పింది హిమబిందు. మంచం ప్రక్కగా కుర్చీలో కూర్చుని పుస్తకం చేతుల్లోకి తీసుకొంది. సంతృప్తి ...మగత నిద్రలోకి జారిపోయేడు శ్రీనివాస్. మధ్యలో ఒకసారి అతను వులికిపడి కళ్ళు విప్పి చూస్తే బెడ్‌లైటు వెలుగులో మెలకువగా బయటకు చూస్తున్న హిమబిందును చూస్తూ కఠినమైనపొర ఏదో మనసులోంచి జారిపోయినట్టయిందతనికి.

*　　*　　*

భీమవరంలో మునలాయన మరణించేరు. మరో పది రోజులవరకూ రానని ఉత్తరం వ్రాసేరు జానకమ్మగారు. తల్లిపోయిందని

# శిలల్లో పెళ్లి పందిరి

ఔర్ర్గాం వస్తే వెళ్ళిపోయేవాడు వంట వాయన. పగలు ఇంటిపని చూసుకొం... రాత్రి తెల్లవార్లు మెలకువగావుం... ప్రకారం శ్రీనివాస్‌కి మందులు ఇస్తూ పది రోజులు గడిపిన హిమ పూర్తిగా చిక్కిపోయింది. ఆమె అలా అవటంచూసి విలవిల లాడ్తోంది శ్రీనివాస్ మనసు. కానీ—ఆతడు తన కృతజ్ఞతని వెల్లడించుకొనేందుకు ఏమాత్రం అవకాశం వుండేదికాదు. తనకు మందు అందించి గబగబా వెళ్ళిపోయే హిమనుచూస్తూ నిస్సహాయంగా నిట్టూర్చే వాడు అతను. ఆ రోజు— డాక్టర్ శశిభూషణ్ సిరెంజిలోకి మందుపెక్కిస్తూ అన్నాడు.

'అనవసరంగా బాగా ఆలోచిస్తావు శ్రీనివాస్ నువ్వు...అందుకే ఇలా జ్వరం తెచ్చుకొన్నావు...పూర్తిగా మెంటల్ వర్రీ వల్ల వచ్చిందిది తెల్సా...? ఆలోచనలు మానేయ్...చూడు...నా తల్లి హిమ నిన్ను బతికించుకొంది సేవలుచేసి — అప్పుడే మరి ఎంతయినా కాబోయేకదూ...'— హామిలి నాక్టడు. శశిభూషణ్ మాటలు ఆపి వాత్సల్యంగా చూసేడు హిమవైపు. హిమ భయంగా చూసింది శ్రీనివాస్‌వైపు.. ఈ మాటలతో అతడికి నిక్కుడు కోపం వస్తుందో అని...డాక్టర్‌ని సాగనంపేందుకు మెట్లుదిగి వెళ్ళింది హిమబిందు. అలసటగా కళ్ళు మూసుకొని వెనక్కి వాలిన శ్రీనివాస్ మదిలో ఎవరో కదుల్తున్నారు,

ఎవరో ఎందుకయ్యారూ...? సాక్షాత్తూ హిమబిందు...

తనవైపు అనురాగంగా ... ఆర్ద్రంగా చూస్తున్న హిమబిందు.

తను అవమానించినా సహించి తనకి సేవలుచేసి బతికించిన హిమబిందు.

అతడితో ఎవరో అంటున్నారు... 'లాభంలేదు శ్రీనివాస్ ప్రకృతికి లొంగాలి నువ్వు.—

'దేశసేవలో నీకు అనవసరం అవు హిమబిందు...దేశసేవకి పెళ్ళి ం కాదు...పెళ్ళంటే పెళుసాలకాదు.. బంధం— స్త్రీ పురుషుల నిర్ధారిసే ంలో ముంచివేసే పవిత్రబంధం.. ...న బిందూ నాగరికతకి ప్రతి... జీవితంలో దేనినైనా ఎప్పుడైన ...న్నకానీ... ప్రేమించిన వాళ్ళు అన్ని దొరకరు నే వా...' సత్యదేవ్ ...వదే వదే ... అంతరంగంలో ప్రతిధ్వనించసాగాయి. శ్రీనివాస్ కళ్ళు నుండి రెండు వెచ్చని అశ్రువులు జారాయి.

హిమని పిలిచి ఆమెఒడిలో తలపెట్టుకొన్నాడు. 'నన్ను క్షమించు బిందూ. పెళ్లి చేసుకోకుండా దేశసేవ చేయాలనీ... దేశసేవకి పెళ్లి ఆటంకం అవుతుందనీ... పిచ్చిగా...ఏమేమో అనుకొన్నాను...నాకళ్ళు తెరిపించేవు ... నీ స్నేహంతో జీవితానికి నీతోడు ఎంత అవసరమో తెలుసుకొన్నాను నీ అనురాగంతో మనసులమధ్య మమత ఏమిటో తెలియ చెప్పావు నువ్వు...'

'నేను...ఒకటి అడుగుతాను ... మీకు కోపం రాదుగా...?'

జాలిగా ముఖంపెట్టి తన ఒడిలో పసివాడిలా చూస్తున్న శ్రీనివాస్ మనసు తెలుసుకొందుకు కుతూహలంగా అడిగింది.

ఎన్నో చెప్పాలని అనుకొన్నా...మాటలు దొరకనివాడిలా హిమచేతి గాజుల్ని సవరిస్తున్న శ్రీనివాస్ తలఎత్తి ఆమెవైపు చూస్తూ ఆర్ద్రంగా అన్నాడు.

'ఏం...అలా అంటున్నావు బిందూ... నేను వట్టి దూర్వాసుడులా కన్పిస్తున్నానా? అదేంకాదు—నువ్వు మాట్లాడే ప్రతిమాట హృదయ పూర్వకంగా చెప్పు...నిజం'...

'అహ...ఏంలేదు...వద్దులెండి'

'చెప్పి తీరాల్సిందే లేకుంటే...పనిష్మెంట్ తెల్సా...' మెత్తని ఆ మాటల్లో తీయని మొండితనం.

హిమ చిన్నగానవ్వి వూరుకొంది.

'చెప్పు బిందూ... లేకపోతే ... నామీద ఒట్టు...'

'ఆ ఒట్టేమిటి' ... అనురాగం చిందే కళ్ళతో చూసింది హిమ.

'మరిచెప్పు ... ఏమిటదీ ...?! కుతూహలంగా చూసేడు.

'ఏంలేదు ... అసలు మీకు పెళ్ళంటే విముఖత ఎందుకూ... ?'

'హా హా...అదా...!!' నవ్వేశాడు శ్రీనివాసు.

'నాకు నో ఫ్రెండ్ వుండేవాడు బిందూ ... శ్యామ్‌సుందర్ అతని పేరు. నేను 'పి. యు. సి.' చదివేటప్పుడు అతను 'బి. ఇ.' ఫైనల్‌ఇయర్ చదివే వాడు. తనుభాలా 'ఇంటెలిజెంట్...నీతికి నిజాయితీకి ప్రతిరూపం శ్యామే. తను యూనివర్సిటీ ఫస్ట్ వచ్చేడు, సాగర్‌లో 'జె. ఇ.'గా చేసేవాడు. అతడిద్వారా తమ పనులు నెరవేరని కాంట్రాక్టర్లు శ్యామ్ భార్యని మెప్పించి అతను లేనప్పుడు ఖరీదైన వస్తువులు ఇంటికి చేరవేశేవారు. వాళ్ళు ఇచ్చేడబ్బుకు ఆశపడ్డ శ్యామ్‌భార్య కాంట్రాక్టర్లు చెప్పినట్లు నడువమనిభర్తను కోరేదిట. ఆఫీస్‌లో అందరి ఎదుట శ్యామ్ ఇంటికి వాళ్ళు చేరవేసిన వస్తువులు చెప్పే వారుట కంట్రాక్టర్లు. చివరికి శ్యామ్ నిజాయితీని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకూడా అనుమానించాడట ... ఇం ట్లో పోరు... బయట అవహేళనలు ... అతి సున్నిత మనస్కుడయిన శ్యామ్ ఓ రాత్రి స్లీపింగ్ పిల్సులని ఈలోకం వదలి పోయాడు. ప్చ్...పాపం ... శ్యామ్‌లాంటి నిజాయితీ పరులకు అలాంటి భార్య దొరకడం అతని దురదృష్టం కదూ ... అప్పటి నుంచీ... నాకు పెళ్ళిఅంటే విముఖత కలిగింది. భార్య అంటే ఆమె ధనవ్యామోహంలో కదలి నా మనసంతా జుగుప్సతో నిండిపోయేది కానీ... నా అంచనాలు తారుమారు చేసింది సారిత వదిన ..., తర్వాత నీలో అనురాగాన్ని, ఆప్యాయతను, లాలసను చవిచూసిన నేను పూర్తిగా మారిపోయాను. అందరూ ఒక్కలా వుండరనీ, దేవతల్లాంటి ఇల్లాళ్ళు వుంటారనీ తెలుసుకొన్నాను ... నాకు ఇప్పుడు ఎవరూ ... మరెవరూ వద్దు బిందూ...నువ్వే కావాలి... నీ అభిప్రాయం చెప్పు బిందూ'...క్రమంగా మంద్రస్థాయికి దిగిన అతని గొంతు మధురంగా...గంభీరంగా... హృదయ నివేదనంగా వుంది. హిమ కళ్ళు ఆనందబాష్పాలతో నిండిపోయి ... తెగిన ముత్యాల్లా నీటి బిందువులు బుగ్గలమీంచి జారిపోతున్నాయి...గుండెల్లో ఏయని సంగీతంలాంటి భావమేదో ఆర్ద్రంగా ఎగసి కళ్ళల్లోంచి సెలయేరులాపారే ఆవేళ ఆమె ఏం జవాబు చెప్తుంది, ... మనసు ఆనందంతో నిండిపోయినవేళ కళ్ళల్లో నీళ్ళు వూరుతాయి... జీవితంలో అనుక్షణం తగిలే ఎదురు దెబ్బలకి బండబారిన నా హృదయాన్ని చిల్చుకు వచ్చే నవ్వు భయంకరంగా వుంటుంది నవ్వినా—ఏడ్చినా ... వాటిని ప్రతిబింబించే గుర్తులు చిత్రంగా తారుమారవుతుంటాయి ఒకోసారి...

'నీ అభిప్రాయం చెప్పు బిందూ...' మరోసారి అడిగేడు శ్రీనివాస్. అతడికి

సమాధానంగా తన ఒడిలోని అతని చేతిని అలాగే ఎత్తి గుండెల కదుముకొంది హిమ ఒంటు... ఈ కన్నీళ్ళు ఎంతతీయగా వున్నాయో... జీవితంలో నో మధుర సన్నివేశం అయినా అనుభవాలయ్యే క్షణాలు ఎంత విలువైనవీ... నిజంగా... ఇలాంటి సంఘటనలు .. రెండు హృదయాల్ని ఒక్క కలిపే క్షణాలు ఎంత మధురమైనవి...?!!!...కలకాలం... అపురూపంగా గుండెల్లో దాచుకోవాల్సిన గుర్తులివి... హిమ తడికళ్ళల్లో మెరుపులు ఇంద్రధనుసుని మరిపిస్తుంటే తన్మయంగా చూస్తుండిపోయేడు శ్రీనివాస్ దూరాన ఎక్కడినుంచో మైకుద్వారా వినిపిస్తోంది పాట:

'కళ్ళల్లో పెళ్ళిపందిరి కనపడసాగే...
పల్లకిలోన వూరేగే ముహూర్తం
మదిలో కదలాడే'...

కొంటె చిరునవ్వుతో తన కళ్ళల్లోకి చూస్తున్న శ్రీనివాస్‌ను చూస్తూ హిమ కళ్ళు సిగ్గుగా వాలిపోయాయి.




# ఆయన తల్లి చెప్పినది ఇప్పుడు వర్తించదు

రాము తల్లి అనేది కుటుంబంలో చాలమంది పిల్లలు ఉండాలి అని. ఎందుకు? వారందరూ బ్రతుకుతారన్నది అనుమానమే మలేరియా, స్ఫోటకం, కలరా మొ॥ వ్యాధులతో చాలమంది పిల్లలు మరణించేవారు, ఇది విధికృతమని ప్రజలు అనుకునేవారు. రాము ఇప్పుడు పెద్దవాడయ్యాడు. ఆయనకు ఒక కుటుంబం ఉంది. చాల అంటువ్యాధులు ఇప్పుడు అదుపులో ఉన్నాయి. టీకాలు, మాధిమందులు పిల్లలను చాల జబ్బులనుండి కాపాడుతాయి. శిశు మరణాలు త్వరితగతిని తగ్గిపోతున్నాయి.




davp 71/345